

నార్కట్‌పల్లి : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తికి కేక్ తినిపిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి

## కాంగ్రెస్ కౌరవులతో బీఆర్ఎస్ పాండవులు పోరాడాలి

- బీఆర్ఎస్‌లో చెత్త అంతా పోయింది
- జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, ఏప్రిల్ 20 : బీఆర్ఎస్ పార్టీలో చెత్త అంతా పోయి అసలు కార్యకర్తలు, నాయకులే మిగిలారని, ప్రతి గ్రామంలో వంద మంది కాంగ్రెస్ కౌరవులతో బీఆర్ఎస్ పాండవులు పోరాడాల్సిన సమయం వచ్చిందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తన 52వ జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన హాజరై కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నియోజకవర్గం నుంచి ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీలు మాద ధనలక్ష్మీనగేశ్, తరాల బలరాం, బొప్పని స్వర్ణలత సురేశ్, సిలువేరు ప్రభాకర్, ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గుర్రం గణేశ్, రాచకొండ వెంకట్, ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న, యాదగిరి పాల్గొన్నారు.

కట్టంగూర్ : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు, నాయకులు పోగుల నర్సింహ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు గుండగోని రాములు, పనస సైదులు, బీరెల్లి ప్రసాద్, జానీ పాషా, చెరుకు నర్సింహ, బెల్లి సుధాకర్, నలమాద సైదులు, బోడ యాదగిరి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పుట్టినరోజు వేడుకలను పట్టణ కేంద్రంలో ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి కేక్ కట్ చేయించి తినిపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యానాల అశోక్ రెడ్డి, బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, చిరుమర్తి యాదయ్య, దుబ్బాక శ్రీధర్, కర్నాటి ఉపేందర్, నరసింహ, వెంకట్ పాల్గొన్నారు.

చిట్యాల : చిట్యాలలో బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు, ఏప్రిల్ 20 : ఈ నెల 27న వరంగ్‌లోని ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభా స్థలాన్ని ఆదివారం మండలానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభకు వచ్చే కార్యకర్తలు. ప్రజలు, అభిమానులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎత్తపు మధుసూదన్‌రావు, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, మాజీ జడ్పీటీసీ అన్నేపర్తి సంతోష శేఖర్, యువజన విభాగం అధ్యక్షుడు ఉజ్జిని అనిల్‌రావు, అధికార ప్రతినిధి బొడ్డు సతీశ్ గౌడ్, కూసుకుంట్ల యువసేన నియోజకవర్గ అధ్యక్షుడు నక్క సుధీర్ పాల్గొన్నారు.



ఎల్కతుర్తిలో సభా స్థలంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

### రజతోత్సవ సభను విజయవంతం చేయాలి : బీఆర్ఎస్‌వీ

నల్లగొండ రూరల్ : ఈ నెల 27 వరంగల్ నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో అదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. సమావేశంలో జిల్లా నాయకులు నోముల క్రాంతి, ప్రేమ్ కుమార్, గంట కిరణ్, నవీన్, నాగరాజు, సాయి, సంజయ్, రాజు, శివ, నాని పాల్గొన్నారు.

గుర్రంపోడ్ : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు కేసీఆర్ సైనికులందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని పార్టీ మండలాధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంతో పాటు ఆమలూరు, బొల్లారం, నడికూడ, కొప్పోలు, వెంకటాపురం, కొయగూరోనిబావి, వట్టికోడు, చేపూర్, మొసంగి, చామలోనిబావి, పిట్టలగూడెం, తేనేపల్లి గ్రామాల్లో ఆదివారం ఈ మేరకు పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే సభకు ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్యక్రమాల్లో ఏపీసీఎస్ వైస్ చైర్మన్ పామనగుండ్ల వెంకన్న, నాయకులు నాగులవంచ నాగేశ్వర్ రావు, కేసాని వెంకట్‌రెడ్డి, కామళ్ల రాములు, మేకల వెంకట్‌రెడ్డి, కూనూరు సైదిరెడ్డి, షేక్ సిరాజ్, మేడి లింగయ్య, వనమాల మహేందర్, కుందారపు యాదగిరి, అనిల్‌రావు, గోన లింగారావు, మారేపల్లి రామకృష్ణ, బొల్లంపల్లి శ్రీకాంత్, కలారి లింగస్వామి పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగార్జున



గుర్రంపోడు : చామలేడు గ్రామంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతిరావు



ఫంక్షన్ హాల్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

## యువత స్వశక్తితో ఎదగాలి

- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట, ఏప్రిల్ 20 : యువత స్వశక్తితో ఎదుగాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. చందంపేట మండలంలోని పోలేపల్లి గేటు వద్ద నిర్మించిన ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌ను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మారుమూల ప్రాంతంలో ఫంక్షన్ హాల్ ఏర్పాటు అభినందనీయమన్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు టీవీఎన్.రెడ్డి పాల్గొన్నారు.

## పెరిగిన శాలిగౌరారం ప్రాజెక్టు నీటి మట్టం

శాలిగౌరారం, ఏప్రిల్ 20 : డెడ్ స్టోరేజీకి చేరుకున్న శాలిగౌరారం ప్రాజెక్టులోకి భారీగా నీరు వచ్చి చేరుతున్నది. ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు మూసీ నది ప్రవహిస్తుండడంతో రామన్నపేట మండలం పల్లివాడ హెడ్ వర్క్ వద్ద నుంచి రాచకాల్వ ద్వారా ప్రాజెక్టులోకి నీరు చేరుతుంది. ఆదివారం సాయంత్రానికి 5.6అడుగుల నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 21అడుగులు కాగా ప్రస్తుతానికి 5.6అడుగుల నీరు చేరింది. శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే మార్గంలోని తుర్కపల్లి హెడ్ వర్క్ వద్ద పేరుకుపోయిన చెత్త, గుర్రపు డెక్కను రైతు సంఘం మండల ప్రతినిధి చామల వెంకటరమణారెడ్డి అధ్వర్యంలో ఆయకట్టు రైతులు శ్రమదానం చేసి చెత్తను తొలగించారు.



శాలిగౌరారం ప్రాజెక్టు

## దోపిడీ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం : జూలకంటి

నల్లగొండ రూరల్/ రామగిరి, ఏప్రిల్ 20: దోపిడీ రహిత సమాజ నిర్మాణమే పార్టీ లక్ష్యం అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ నల్లగొండ డివిజన్ నాయకుడు, ఖాజీ రామారం మాజీ సర్పంచ్ రుద్రాక్ష ఎర్రయ్య –లింగమ్మ స్మారక స్తూపాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం, పాలడుగు నాగర్జున, ఎండీ సలీం, నన్నూరి వెంకటరమణారెడ్డి, బయన్న, నలపరాజు సైదులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

## జయ స్కూల్‌లో కేజీ కాన్వొకేషన్

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 20 : పట్టణంలోని లిటిల్ స్కాలర్స్, జయ స్కూల్‌లో శనివారం రాత్రి కేజీ కాన్వొకేషన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నది. పాఠశాల చైర్మన్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్ల పద్మ పాల్గొన్నారు.




కాన్వొకేషన్‌లో హాజరైన జయ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 20 : మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఆదివారం వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాలు.. కట్టంగూరు మండలం కలిమెర గ్రామానికి చెందిన కట్ట రాజారాములు(65) మెకానిక్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అక్కెనపల్లి గ్రామానికి చెందిన గుడిసె ఇమ్మయ్య తన బైక్‌పై రాజారాములును కూర్చోబెట్టుకొని అమ్మనబోలు నుంచి అక్కెనపల్లికి వస్తుండగా మార్గ మధ్యంలో అదే గ్రామానికి చెందిన చీరబోయిన సత్యనారాయణ బైక్‌ను అతివేగంగా ఢీ కొట్టాడు. ఈ ఘటనలో రాజారాములు ఎగిరి రోడ్డుపై పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు.




కట్టంగూర్ కల్మెర రోడ్డులో గల మంచినీటి ట్యాంకు చుట్టూ చేరిన మురుగు

## అపరిశుభ్రంగా మంచినీటి ట్యాంకులు

- పర్యవేక్షించని అధికారులు

కట్టంగూర్, ఏప్రిల్ 20 : ప్రజలకు రక్షిత నీటిని అందించే లక్ష్యంతో గ్రామాల్లో ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకులు అపరిశుభ్రంగా మారాయి. తాగునీటిని సరఫరా చేస్తున్న ట్యాంకుల చుట్టూ అపరిశుభ్రత నెలకొన్నది. నీరు నిల్వ చేసే ట్యాంకులను నిర్లక్ష్యంగా వదిలేస్తుండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. మండల కేంద్రంలో గల కృష్ణా జలాల మినీ ట్యాంకుల చుట్టూ మురుగు చేరి మంచినీరు కలుషితమవుతున్నది. మండల, గ్రామస్థాయి అధికారులు పట్టించుకోకపోవడంతో అపరిశుభ్రత నీటిని తాగుతూ ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. కల్మెర రోడ్డులో ఉన్న ట్యాంకు చుట్టూ మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తున్నా పట్టించునే నాథుడే కరువయ్యాడు. నెలల తరబడి ట్యాంకులను శుభ్రం చేయడం లేదని, క్లోరినేషన్ ఊసే లేదని స్థానికులు మండి పడుతున్నారు. ట్యాంకులు శుభ్రం చేయకపోవడం, మంచినీటి సరఫరాపై పర్యవేక్షణ లేకపోవడంతో నీళ్లు కలుషిమవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి ట్యాంకు చుట్టూ పేరుకుపోయిన మురుగు, పిచ్చి మొక్కలను తొలగించి మంచినీరు అందించాలని కాలనీ వాసులు కోరుతున్నారు

## మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని బీఆర్ఎస్ ధర్నా

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 20 : హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డులో పనిచేస్తూ మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడు నర్రా నరసింహ కుటుంబానికి న్యాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఎదుట ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే నిండు ప్రాణం పోయిందని, తక్షణమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించి అదుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, గోలి గిరి, నరసింహ, సుధాకర్ గౌడ్, నరసింహ పాల్గొన్నారు.

## శ్రీధర్‌బాబుకు మాజీ ఎమ్మెల్సీ కర్నె పరామర్శ

చండూరు, ఏప్రిల్ 20 : పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు శిరంశెట్టి శ్రీధర్ బాబు తల్లి బాలమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా అంత్యక్రియలకు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ హాజరై బాలమ్మ మృతదేహానికి నివాళులర్పించి శ్రీధర్‌బాబును ఓదార్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, పానుగోటి అంజన్‌రావు, రాపోలు ప్రభాకర్, సింగాపురం మల్లారెడ్డి, బోడ సుమన్, గజ్జల కృష్ణారెడ్డి, బొమ్మరబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లయ్య సేవలు మరువలేనివి : సీపీఐ

మర్రిగూడ, ఏప్రిల్ 20 : మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు కాగు ఎల్లయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా ఆ పార్టీ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షం రెడ్డి, సహాయ కార్యదర్శి బూడిద సురేశ్, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం

త్రిపురారం, ఏప్రిల్ 20 : మండలంలోని నీలాయిగూడెం గ్రామానికి చెందిన పెరిక వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జీహెచ్ఎంసీ అల్వాల డిప్యూటీ కమిషనర్ ఉమ్మడి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో వంగాల తిరుమలరెడ్డి, వేముల నాగయ్య, సందీప్, శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి, బలరాంరెడ్డి, నాగిరెడ్డి, లింగయ్య, వెంకన్న, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్) : మండలంలోని రంగుండ్ల గ్రామానికి చెందిన మందుగుల సాంబయ్య ఇటీవల మృతిచెందగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌కుమార్, నాయకులు బుర్రి రాంరెడ్డి, ఆంగోతు భాషానాయక్, షేక్ ముస్తఫా, అబ్దుల్ కరీం, గజ్జల నాగార్జునరెడ్డి, ఇస్రం లింగస్వామి, పోలోజు రమేశ్‌చారి, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, అనుముల కోటేశ్, గజ్జల వినోద్‌రెడ్డి, నిషాంత్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

### నేడు చందంపేటకు మంత్రి పొంగులేటి

చందంపేట, ఏప్రిల్ 20 : రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్‌తో కలిసి సోమవారం చందంపేట మండల కేంద్రానికి రానున్నారు. చందంపేట తాసీల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్న భూ భారతి చట్టం–2025 అవగాహన సదస్సులో మంత్రి పాల్గొననున్నారు.

### నేడు మిర్యాలగూడలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

మిర్యాలగూడ, ఏప్రిల్ 20 : పట్టణంలోని రామచంద్రగూడెం సబ్‌స్టేషన్‌లో మెయింటెనెన్స్ వర్క్ జరుగుతున్నందున రామచంద్రగూడెం, బంగారుగడ్డ, శ్రీనిధికాలనీ, భాగ్యనగర్, చైతన్యనగర్, తాళ్లగడ్డ, రాంనగర్, ఏడుకోట్లతండా పరిసర ప్రాంతాల్లో నేడు సాయంత్రం 3 నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ మహేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్రగూడెం సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11కేవీ ఆర్‌సీగూడెం ఫీడర్ వర్క్ జరుగుతున్నందున చైతన్యనగర్, రామ్‌నగర్, తాళ్లగడ్డ పరిసర ప్రాతాల్లో నేడు సాయంత్రం 4 నుంచి 6గంటల వరకు విద్యుత్ సరఫరాలో నిలిపివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

### నల్లగొండలో ఉదయం 10 నుంచి..

నల్లగొండ సిటీ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో ఎల్‌టీ లైన్ మరమ్మతుల నేపథ్యంలో సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ వేణుగోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో శ్రీనగర్‌కాలనీ, లక్ష్మీ నరసింహకాలనీ తదితర ప్రాంతాల్లో కరెంట్ నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

### విద్యుదాఘాతంతో యువకుడు మృతి

మిర్యాలగూడ(మాడ్గులపల్లి), ఏప్రిల్ 20 : మాడ్గులపల్లి మండలంలోని గంద్రవానిగూడెం గ్రామంలో శనివారం రాత్రి విద్యుదాఘాతంతో యువకుడు మృతిచెందాడు. ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన వివరాలు.. చత్తీస్‌గఢ్ రాష్ట్రం గరియాబండ్ జిల్లా ముంగర్ గ్రామానికి చెందిన హేమసాగర్ పాటిల్(21) గంద్రవానిగూడెం గ్రామ శివారులో అనిల్‌రెడ్డికి చెందిన ఇటుకబట్టీలో పని చేస్తున్నాడు. ఆదివారం రాత్రి హేమసాగర్ పాటిల్ ఇటుక బట్టీల వద్ద గల తన రూమ్‌లో తడి చేతులతో డబుల్ పిన్ హోల్డర్‌తో సెల్‌ఫోన్ చార్జింగ్ పెడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై కింద పడ్డాడు. కుటుంబసభ్యులు, బట్టీ యజమాని గమనించి క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా దవాఖానకు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కాగా మృతుడి సోదరి సునితాపాటిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## భూ భారతితో రైతులకు ప్రయోజనలు : కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 20 : భూభారతి చట్టంతో రైతులకు బహుళ ప్రయోజనలున్నాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నల్లగొండ మండలంలోని దోమలపల్లి రైతు వేదికలో భూ భారతిపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అధికారుల క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తరువాతే భూములు రిజిస్ట్రేషన్ చేసే అవకాశం ఇందులో ఉందన్నారు. సమావేశంలో ఆర్డీఓ అశోక్‌రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్, వైస్ చైర్మన్ వెంకన్న, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, గుమ్మల మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



నల్లగొండ : దోమలపల్లిలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

## విద్యతోనే అన్ని రంగాలు అభివృద్ధి : ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

మునుగోడు, ఏప్రిల్ 20 : విద్యతోనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం రాత్రి వార్షికోత్సవ వేడుకలను హెచ్ఎం సుంకరి భిక్షంగౌడ్ అధ్యక్షతన నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించాలని, వారి మనోభావాలకు అనుకూలంగా బోధిస్తే చురుకుదనం పెరిగి అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య భారీగా తగ్గిందని, దీనికి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలే కారణమని విమర్శించారు. 20 ఏండ్ల క్రితం 35లక్షల వరకు ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 16 లక్షలకు పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ చొల్లేటి వెంకటేశ్వర్లు, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాశ్ నేత తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

## ఓపెన్ స్కూల్ పరీక్షలు షురూ

రామగిరి, ఏప్రిల్ 20 : ఓపెన్ ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ప్రారంభమైనట్లు డీఈఓ భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ తెలుగు పరీక్షకు 1,813 మందికి గాను 1,545 మంది హాజరైనట్లు తెలిపారు. అదే విధంగా 'పది' పరీక్షకు 1,310 మందికి గాను 1,137 మంది హాజరైనట్లు పేర్కొన్నారు. డీఈఓతో పాటు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సత్తమ్మ, స్క్వాడ్ బృందాలు పరీక్ష సెంటర్లనుతనిఖీ చేశారు.


## కేవీపీఎస్ ఆధ్వర్యంలో కులాంతర వివాహం

రామగిరి, ఏప్రిల్ 31 : శాలిగౌరారం మండలం మాచారం గ్రామానికి చెందిన శంకర్‌యాదవ్, అదే గ్రామం బేస్త కులానికి చెందిన దీప్తి ప్రేమించుకున్నారు. అయితే వీరి కులాలు వేరు కావడంతో పెద్దలు వివాహానికి అంగీకరించ లేదు. నల్లగొండలోని కేవీపీఎస్ కార్యాలయంలో సంఘం నాయకులు ఆదివారం కులాంతర వివాహం జరిపించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, వివిధ సామాజిక సంఘాల నాయకులు పందుల సైదులు, మానుపాటి భిక్షమయ్య, వెంకటరమణారెడ్డి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలి : డీవైఎఫ్ఐ

చిట్యాల, ఏప్రిల్ 20 : జాబ్ క్యాలండర్ ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫికేషన్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్ డిమాండ్ చేశారు. మండలంలోని పిట్టంపల్లిలో ఆదివారం జరిగిన సంఘం మండల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జిట్టా రమేశ్, మండలాధ్యక్షుడు పంది నరేశ్, మండల కార్యదర్శి వడ్డగోని మహేశ్, పిట్టంపల్లి మాజీ ఉప సర్పంచ్ మెట్టు పరమేశ్ ఉన్నారు.

### చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



మిర్యాలగూడలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ శ్రేణులు

మిర్యాలగూడటౌన్, ఏప్రిల్ 20 : పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

హాలియా : పట్ణంలో ఏపీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిపారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు రామస్వామి, నియోజకవర్గ ఇన్‌చార్జి మువ్వా అరుణ్‌కుమార్ ఉన్నారు.

చిట్యాల : చిట్యాలలోని కనకదుర్గమ్మ గుడి సెంటర్‌లో టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి పంచి పెట్టారు.



గుర్రంపోడ్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



కట్టంగూర్‌లో జడ్పీహెచ్ఎస్‌లో..



చిట్యాల : ఉరుమడ్ల జడ్పీహెచ్ఎస్‌లో..

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గుర్రంపోడ్, ఏప్రిల్ 20 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో 2007–08లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం అదే పాఠశాల ఆవరణలో సమ్మేళనమయ్యారు. 18 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భగా అప్పటి ఉపాధ్యాయులు జయప్రకాశ్ రెడ్డి, రాములు, చామకూరి లింగారెడ్డి, కౌసల్య, కవిత, విజయ, ఝాన్సీని సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు గంగిరెడ్డి కురుణాకర్, వడ్డెగోని సైదులు, పోలేపల్లి అమరేందర్, మల్లోజు రవీంద్రాచారి, సురేశ్, శివ శంకర్, శ్రీను పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల ఉన్నత పాఠశాలలో 2001–02లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఘనంగా సమ్మేళనమయ్యారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులు యాదగిరిరెడ్డి, లింగారెడ్డి, రంగారెడ్డి, కొమ్ము శ్రీనివాస్, శోభారాణి, పద్మజ, రమాదేవిని సన్మానించి మెమెంటోలు అందించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు ముడుసు భిక్షపతి, చెరుకు రవి, చింతపల్లి యాదగిరి, శివ, రామలింగయ్య, సతీశ్, నర్సింగ్ శ్రీను, మౌనిక, శైలజ, మమత, కవిత పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల జడ్పీహెచ్ఎస్‌లో 1998–99లో పదో తరగతి చదివిన విద్యార్థులు సమ్మేళనమయ్యారు. ఉపాధ్యాయులు లక్ష్మీ నరసింహారావు రాంప్రసాద్, కుకడాల గోవర్దన్, పాలకూరి నోములు, యోగేంద్రనాథ్ హాజరయ్యారు.